నిరంతరం ప్రజల్లోనే..

- జగనన్న ప్రభుత్వ హయాంలో 'గడపగడపకు వైఎస్సార్‌సీపీ'
- లోటుపాట్లు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం
- ఐదేళ్లుగా పత్తా లేని టీడీపీ నాయకులు
- ముఖం చాటేసిన మాజీ ఎమ్మెల్యే పల్లా
- ఎన్నికల వేళ ఓట్ల కోసం పాట్లు



విస్తరించిన పాతగాజువాక జంక్షన్



అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో డిజిటల్ బోర్డుపై బోధన



గాజువాక : రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఐదేళ్ల నుంచి ప్రజలతోనే మమేకమవుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా దాదాపు రెండేళ్ల నుంచి ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు స్వయంగా తెలుసుకోవడం రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు తెలుసుకుంటూ ప్రభుత్వం తరఫున వారికి ఎంతమేర లబ్ధి చేకూరుతోందో వివరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. లబ్ధిదారులకు ఏ పథకం ద్వారా ఎంత మేర లబ్ధి కలిగిందనే వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను ముద్రించి, ఈ పథకాలు అందుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే అందుబాటులో ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కింది.

ప్రతీ వార్డు 13 సార్లు సందర్శన

వైఎస్సార్‌సీపీ తరఫున 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డి ఈ అయిదేళ్లలో గాజువాక నియోజకవర్గంలో రూ.2వేల కోట్ల విలువైన సంక్షేమ పథకాలు, రూ.500 కోట్ల అభివృద్ధి పనులు అమలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు ఎమ్మెల్యే నాగిరెడ్డి గడిచిన రెండేళ్లలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలోని 94 సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటి గడప తొక్కి సంక్షేమం, అభివృద్ధి పథకాల పట్ల ఆరా తీసినట్లు ప్రజలే చెబుతున్నారు. నియోజకవర్గంలో 25 వేల మంది అర్హులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచినప్పట్నుంచీ ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వరకు నియోజకవర్గంలో ప్రతీ వార్డును సగటున 13 సార్లు సందర్శించిన ఘనతను నాగిరెడ్డి సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి మద్దతునివ్వడమే కాకుండా ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ గాజువాక అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కుటుంబం ముందునుంచి సేవాపథంలోనే ఉంది. గాజువాక పారిశ్రామికవాడగా రూపాంతరం చెందేందుకు వారి కుటుంబం భూములను కూడా ఇవ్వడంతో ఈ ప్రాంతానికి చెందిన వేలాది మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించాయి. దీంతో ప్రజలు గుడివాడ కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారు. అమర్‌నాథ్‌పైన అదే అభిమానాన్ని చూపిస్తున్నారు. ఎన్నికల ప్రచార వేళ విశేష మద్దతునిస్తున్నారు.

వార్డుల్లో ప్రగతి పరుగు

నియోజకవర్గంలోని వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులు వడివడిగా సాగుతున్నాయి. ప్రతీ వార్డులో రూ.10 కోట్లకు తక్కువ కాకుండా అభివృద్ధి పనులను చేపట్టారు. ప్రతీ కాలనీలోను సీసీ రోడ్లు, కాలువలు, కల్వర్టులు, గెడ్డలకు రక్షణ గోడల నిర్మాణంతో పాటు కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గాలు, రక్షణ గోడలు, నీటి సమస్య పరిష్కారానికి నూతన పైపులైన్‌ల నిర్మాణం, సామాజిక భవనాల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, శ్మశాన వాటికల అభివృద్ధిని చేపట్టారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పన కోసం నియోజకవర్గంలో దాదాపు రూ.180 కోట్లు ఖర్చు చేస్తున్నారు.



రూపురేఖలు మారిన గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



అభివృద్ధి చేసిన తిరుమలనగర్ చిల్డ్రన్స్ పార్కు



హౌస్ కమిటీ లబ్ధిదారులకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, సుబ్బారెడ్డి తదితరులు (ఫైల్)

దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం

- గాజువాక హౌస్ కమిటీలో జీవో నంబర్ 301 ప్రకారం పొందిన క్రమబద్ధీకరణ పట్టాలకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సర్వ హక్కులను కల్పిస్తూ 2002 మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందజేసింది.
- విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం తమ ఇళ్లు, భూములను వదులుకున్న కణ్ణవానిపాలెం నిర్వాసితులకు ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అగనంపూడి వద్ద సర్వే నంబర్ 156లో లేఅవుట్‌ను వేసి అర్హులందరికీ స్థలాలను కేటాయించింది.
- ఫార్మాసిటీ కాలనీలలో 174 మంది మేజర్ సన్స్‌కు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేసింది.
- పారిశ్రామిక అవసరాల కోసం భూములను ఇచ్చిన తుంగ్లాం, ఫకీర్‌తక్యా, యాదవ జగ్గరాజుపేట, వడ్లపూడి గ్రామాల నిర్వాసిత రైతులకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలను జారీ చేసింది.

చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులు

- ఇప్పటికే ఉన్న మూడు పీహెచ్‌సీల అభివృద్ధి, కొత్తగా ఎనిమిది యూపీహెచ్‌సీల నిర్మాణం కోసం ప్రభుత్వం మొత్తం రూ.27.32 కోట్లను ఖర్చు చేసింది. అగనంపూడి ఏరియా ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడలకు అప్‌గ్రేడ్ చేసింది.
- గాజువాక నియోజకవర్గంలో 62 ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమం కింద రూ.25.87 కోట్లతో అభివృద్ధి చేసింది.
- రూ.1.10 కోట్ల వ్యయంతో గాజువాక హైస్కూల్ రోడ్, రూ.1 కోటితో బీసీ రోడ్, రూ.6.4 కోట్లతో వంటిల్లు జంక్షన్ నుంచి బీసీ రోడ్ వరకు గల కణితి రోడ్, రూ.11 కోట్లతో కూర్మన్నపాలెం-దువ్వాడ స్టేషన్ రోడ్, రూ.5.4 కోట్లతో పెదగంట్యాడలోని సిద్దేశ్వరం ప్రధాన రహదారిని అభివృద్ధి చేశారు.
- రూ.72 లక్షలతో పాతగాజువాక జంక్షన్, రూ.36 లక్షలతో ఆటోనగర్ జంక్షన్, రూ.40 లక్షలతో వందడుగుల రోడ్ జంక్షన్, రూ.40 లక్షలతో శ్రీనగర్ జంక్షన్‌ను అభివృద్ధి చేశారు.

పల్లా అప్పుడూ లేదు.. ఇప్పుడూ లేదు

- పైగా బినామీల పేరిట భూ కబ్జాలు

పల్లా శ్రీనివాసరావు 2014లో గాజువాక ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ ఐదేళ్ల కాలంలో రెవెన్యూ అధికారులను, బినామీలను అడ్డం పెట్టుకుని పలు భూకబ్జాలకు పాల్పడ్డారు. ఆ కాలంలోనే ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డుల ట్యాంపరింగ్ కూడా జరిగింది. అభివృద్ధి పేరుతో రోడ్లను ఎక్కడికక్కడ తవ్వేసి వదిలేశారు. ప్రభుత్వ పథకాలు ఎవరికి అందుతున్నాయన్న విషయంలో ఏనాడూ ఒక్క గడపకు వెళ్లి వివరాలు తెలుసుకున్న దాఖలాలు లేవు. సిఫార్సులకే అధిక ప్రాధాన్యత కల్పించారనే విమర్శలున్నాయి. 2019లో ఓడిపోయిన తరువాత కూడా తన పద్ధతి మార్చుకోలేదు. గాజువాకలోని తన పార్టీ కార్యాలయానికే పరిమితమయ్యారు. గడిచిన ఐదేళ్లలో కూడా ఆయన ఏ ఒక్క గ్రామంలోను ప్రజా సమస్యలపై పర్యటించిన సందర్భాలు లేవు. ప్రస్తుతం పల్లా శ్రీనివాసరావుకు మద్దతుగా ఉన్న పవన్ కల్యాణ్ కూడా గాజువాకలో పోటీ చేసిన ఓడిపోయిన విషయం తెలిసిందే. ఆయన కూడా గత ఐదేళ్లలో ఒక్కసారి వారాహి యాత్ర కోసం రావడం తప్ప గాజువాక ప్రజలను కలుసుకున్న దాఖలాలు లేవు.

క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్‌సీపీతోనే..



సంఘీభావం తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

అక్కిరెడ్డిపాలెం: ఎస్సీ, ఎస్టీలంతా వైఎస్సార్ సీపీతోనే ఉన్నారని పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి అన్నారు. చట్టివానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ 66, 67, 68, 69,70 వార్డుల ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మాటూరు శ్రీనివాసరావు, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజు, సాపయ్య బ్రహ్మయ్, బలిరెడ్డి పెంటారావు, పుల్లారావు, బోనెల జోసెఫ్, బల్లంకి నాగరాజు, ములకలపల్లి వెంకటేష్, డాక్టర్ రాజారావు, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మే 2న దళితుల ఆత్మీయ సమావేశం

గాజువాక వైఎస్సార్ సీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో మే 2న సాయంత్రం పెద గంట్యాడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణ వద్ద వైఎస్సార్ సీపీ దళిత సోదరీమణుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి తెలిపారు. అమర్‌నాథ్‌ను మిందిలోని ఆయన నివాసం వద్ద కలిసిన నాయకులు సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు.

ఉక్కునగరంలో సీపీఎం బైక్ ర్యాలీ



ర్యాలీ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గంగారావు

ఉక్కునగరం: ఉక్కునగరంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ర్యాలీని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ప్రారంభించారు. ఉక్కునగరంలోని పలు సెక్టార్లలో బైక్ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో గాజువాక సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, సీనియర్ కార్మిక నాయకులు ఎస్.రామారావు, ప్లాంట్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

చిట్టిబాబు సేవలు చిరస్మరణీయం

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి విశేష సేవలు అందించిన నాయకులను మరిచిపోలేం అని ఆ పార్టీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి అన్నారు. వైఎస్సార్‌సీపీ నగర కార్యదర్శి దివంగత రెడ్డిపల్లి చిట్టిబాబు సంతాపసభను ఆదివారం మిందిలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి, మింది గ్రామస్తులకు చిట్టిబాబు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుడివాడ లతీష్, ఈటి శ్యామలరావు, ఈటి శ్రీరాములు, గుడివాడ గురునాథరావు, సంద్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, పి. శ్రీహరి పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై మోసం



సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

ఉక్కునగరం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదితర అంశాలపై టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రజలను మోసం చేశాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక హోదాను మేనిఫెస్టోలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. సీపీఎం నాయకులు సీహెచ్. నర్సింగరావు, గాజువాక సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ వినతి : స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించేలా సహకరించాలని కోరుతూ స్టీల్ సీఐటీయూ నాయకులు షర్మిలకు వినతిపత్రం అందించారు.

ట్రాన్స్‌పోర్టు రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

గాజువాక : ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్లకు ఎప్పుడూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గాజువాకలో ఆదివారం నిర్వహించిన రవాణా మోటారు రంగ, అనుబంధ అసోసియేషన్ల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధిలో రవాణరంగం కూడా కీలక భూమిక వహిస్తోందని, అలాంటి రంగంలో ఉన్న అసోసియేషన్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఏ సమస్య వచ్చినా తన ఇంటికి వచ్చి కలవవచ్చన్నారు. గాజువాకను అభివృద్ధి చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ రాజాన రామారావు, ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ నాయకులు తమ్మిన నాయుడు, ఉమా మహేశ్వరరావు, కేసారపు శ్రీను రమేష్, శ్రీలేఖ శ్రీనివాస్, సతీష్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో క్షత్రియులకు ప్రాధాన్యం



క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్

కూర్మన్నపాలెం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో క్షత్రియులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వి.వి.ఎస్.ఎమ్. రాజా అధ్యక్షతన కూర్మన్నపాలెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో క్షత్రియులకు 5 ఎమ్మెల్యే సీట్లు, 1 ఎంపీ సీటును కేటాయించారని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ 5 ఎమ్మెల్యే సీట్లు కేటాయించగా అందులో విశాఖ జిల్లాకు చెందిన వారు ఇద్దరు ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ముగ్గురు క్షత్రియులకు ఎమ్మెల్సీ పదవులు కూడా ఇచ్చి వారిపట్ల ఉన్న గౌరవాన్ని జగన్‌మోహన్ రెడ్డి చాటుకున్నారన్నారు. పార్టీలో నలుగురు క్షత్రియులకు రాష్ట్ర కార్యదర్శి పదవులు కూడా ఇచ్చారని, అదే విధంగా ప్రసాద్‌రాజును చీఫ్ విప్‌గా నియమించారని అన్నరు. వీటన్నింటికి మించి జిల్లాల పునర్విభజన సమయంలో కొత్తగా ఏర్పడిన జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టిన ఘనత వైస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అదే జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా పనిచేయడం తన అదృష్టమన్నారు. అల్లూరి సీతారామరాజు భారీ విగ్రహాన్ని పాడేరులో తన చేతుల మీదుగా ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. తనను బిడ్డగా భావించి ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు ఫ్యానుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. క్షత్రియులకు ఎటువంటి సమస్య వచ్చినా ఆదుకుంటానని, క్షత్రియ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్షత్రియులకు రాజకీయ ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నియోజకవర్గ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు, 86వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు, కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, ఉరుకూటి చందు, నాయకులు భూపతిరాజు శ్రీనివాసరాజు, మంత్రి రాజశేఖర్, వెలుగుల పరశురాముడు, దిలీప్, వాడపల్లి రామచంద్రరాజు, ప్రసాద్ రాజు, సతీష్‌వర్మ, కిరణ్‌వర్మ, డీజీఆర్‌కె రాజు, మురళీరాజు, హరీష్‌వర్మ, పెప్సీ శ్రీను, క్షత్రియ సంఘాల నాయకులు, క్షత్రియులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌కు టైలర్ల సంఘీభావం



మంత్రి అమర్‌నాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను విశాఖ జిల్లా టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆయన నివాసంలో కలిశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోలో జగనన్న చేదోడు పథకాన్ని కొనసాగిస్తామని ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అమర్‌నాథ్‌కు గాజువాక టైలర్స్ అసోసియేషన్ తరఫున మద్దతు అందిస్తామన్నారు. అనంతరం తమ సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన అమర్‌నాథ్ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విశాఖ జిల్లా టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూనూరు మల్లికేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అతికినశెట్టి సత్యనారాయణ, టి.పుల్లయ్య నాయుడు, బొడ్డు సాంబశివరావు, చిన్నారావు, కె.శ్రీనివాసరావు, కోడి గోవిందు, రమణ పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌కు అపూర్వ ఆదరణ

- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- వార్డుల్లో జోరుగా ఎన్నికల ప్రచారం



73వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్



అమర్‌నాథ్‌ను గజమాలతో సత్కరిస్తున్న ధర్మాల శ్రీను



69వ వార్డు తుంగ్లాంలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న అమర్‌నాథ్ సోదరి సురేఖ



68వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష

పెదగంట్యాడ: వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అడుగడుగునా నీరాజనాలతో స్వాగతం పలుకుతున్నారు. ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో తమకు మేలు జరిగిందని ప్రజలు ఆనందంగా చెబుతున్నారు. అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని సమతానగర్, కొత్తకర్ణవానిపాలెం, చిన నడుపూరు ప్రాంతాల్లో గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ ఆదివారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రజలంతా అమర్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. భూపతిరాజు శ్రీనివాస్‌రాజు, రామకృష్ణరాజు, గొందేశి వెంకటరమణారెడ్డి, కులుకూరి మంగరాజు, నారాయణరావు, దాసరి పైడిరాజు, రాజు, గొరుసు సత్యం, కంది నాయుడు, ఆలీ, కిరణ్ పాల్గొన్నారు.

గంగవరంలో..

పెదగంట్యాడ: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో 64వ వార్డు గంగవరంలో గుడివాడ అమర్‌నాథ్ ఆదివారం చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఈ ప్రాంతంలో ప్రజలంతా అమర్‌నాథ్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు కరపత్రాలు అందించారు. సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో అమర్‌నాథ్ భార్య హిమగౌరి, ఆయన సోదరి సురేఖ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నక్క రమణ, పెంటయ్య, సలీం, పైడిరాజు, సింగపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అమర్ అన్నను ఆశీర్వదించండి

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సోదరి సురేఖ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 69వ వార్డు తుంగ్లాంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ కరపత్రాలను అందజేశారు. అమర్‌నాథ్‌ను గెలిపిస్తే ప్రజల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. 69వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కాకి అప్పల రెడ్డి, అంగ బాబూరావు, బోగాది రజని, వినోద్‌రెడ్డి, రామిరెడ్డి, శంకర్రావు, బుజ్జి, బోగాది అప్పారావు, ఉదయ్, ఈగలపాటి యువశ్రీ, వెంకటేశ్వరరావు, సంద్రాన రమణ, గొందేశి సుధీర్ రెడ్డి, మద్ది తేజేశ్వర్ రెడ్డి, మద్ది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో..

అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరుతూ 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ చిన్న అక్కిరెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఏ సమస్య వచ్చినా పిలిస్తే పలికే వ్యక్తిగా అమర్‌నాథ్ అందుబాటులో ఉంటారని, సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంద్రాన నూకరాజు, గొంతిన శ్రీనివాసరావు, శ్రీనివాస రెడ్డి, తెంటు గోపాలరావు, సయ్యద్ హుస్సేన్, కె.శ్రీనివాసరావు, సతీష్, నేలపాటి శ్యాంబాబు, పిల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

87వ వార్డులో ..

కూర్మన్నపాలెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి మద్దతుగా 87వ వార్డు కణితి ఆర్‌హెచ్ కాలనీ 71వ పోలింగ్ బూత్ పరిధిలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాండ్రేగుల రమణ, కాండ్రేగుల అప్పలనాయుడు, వడ్లపూడి ఈశ్వరరావు, కోనేటి పారిపల్లి, చొప్ప శ్రీను, కొలవరపు అచ్చిబాబు, కాండ్రేగుల కృష్ణ, దేముడు, చిట్టి యశోద, రాజేష్, ప్రదీప్, కొట్యాన నారాయణరావు, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

- వడ్లపూడిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇల్లపు రాము ఆధ్వర్యంలో కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను నూటికి నూరుశాతం అమలు చేశారన్నారు. పేదలకు మరింత లబ్ధి చేకూర్చేలా ప్రకటించిన తాజా మేనిఫెస్టోను పూర్తిశాతం అమలు చేసే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొండా గోవిందరాజులు, జెర్రిపోతుల ఆదినారాయణ, జెర్రిపోతుల ఈశ్వరరావు, కర్రి నాగేశ్వరరావు, జెర్రిపోతుల అప్పారావు, సేనాపతి సింహాచలం పాల్గొన్నారు.
- కణితి ఆర్.హెచ్.కాలనీలో మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, వార్డు సీనియర్ నాయకుడు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ముద్దపు దామోదరరావు, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, ఆడారి శ్రీను, చిత్రాడ రాజు, దుగ్గపు నరసింహమూర్తి, పోలాకి శ్రీను, డబ్బాల సత్తిబాబు, ఆదినారాయణ, చిత్రాడ సూరిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

72వ వార్డులో హిమగౌరి ప్రచారం

గాజువాక : వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన భార్య హిమగౌరి 72వ వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమె సుందరయ్య కాలనీ, కర్ణవానిపాలెం, ఎంప్లాయిస్ కాలనీ, అఫీషియల్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వాసవి నాయుడు, భవాని, సంతోష్, కుమార్ సాయి, జానకి, ధనలక్ష్మి, విజయ, వరలక్ష్మి, విజయలక్ష్మి, గోవింద్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

76వ వార్డులో..

పెదగంట్యాడ: గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమర్‌నాథ్ సోదరి సురేఖ కోరారు. వైఎస్సార్ సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని స్వతంత్రనగర్‌లో ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. రంబ నారాయణమూర్తి, సత్యనారాయణ, మంత్రి శంకరనారాయణ, తాటికొండ జగదీష్ పాల్గొన్నారు.

కొండయ్యవలసలో..

అగనంపూడి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తూ 86వ వార్డు కొండయ్యవలసలో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పెదిరెడ్ల హరీష్, మహిళా నాయకురాలు దాసరి సత్యవేణి ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ జేసీఎస్-2 కన్వీనర్ ఇల్లపు ప్రసాద్, గాజువాక జేసీఎస్ కో-ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, జిల్లా కార్యదర్శి నక్కా రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



87వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు



స్వతంత్రనగర్‌లో ప్రచారం చేస్తున్న సురేఖ



కొండయ్యవలసలో ప్రచారం చేస్తున్న ప్రసాద్